ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ

ధర్మపురి, జూలై 25: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కమిషనర్ శ్రీనివాస రెడ్డి సూచించారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని మామిడివాడ, గాజులవాడల్లో ఇంటింటికీ పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ధర్మపురి, జూలై 25: మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను గురువారం ఎంపీడీవో రవీందర్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో నరేశ్ ఉన్నారు.

పెగడపల్లి ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, జూలై 25: పెగడపల్లి ఎస్ఐగా రవికిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రామకృష్ణ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ఎస్ఐగా పనిచేసిన రవికిరణ్ పెగడపల్లికి బదిలీపై వచ్చారు.

కట్లకుంటలో ఉచిత వైద్య శిబిరం

గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్

మేడిపల్లి, జూలై 25: కట్లకుంట గ్రామంలో గురువారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఎంపీడీవో పద్మావతి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సమీయొద్దీన్, ఎంపీవో నీరజ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి

మేడిపల్లి, జూలై 25: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలకు సూచించారు. మేడిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వీధులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ఎంపీవో నీరజ, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- సారంగాపూర్ పీహెచ్‌సీ, కస్తూర్బా, బీర్‌పూర్ తహసీల్ కార్యాలయం సందర్శన

సారంగాపూర్, జూలై 25: వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా పాఠశాల, బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్, తహసీల్ కార్యాలయాలను గురువారం ఆయన సందర్శించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీలు చేయాలని, జ్వరంతో వచ్చిన వారికి డెంగ్యూ, మలేరియా తదితర పరీక్షలు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఆరోగ్య కేంద్రంలో ఒక్క ప్రసవం కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించగా, అందరూ జగిత్యాలకే వెళ్తున్నారని వైద్య సిబ్బంది సమాధానం ఇచ్చారు. గర్భిణులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కస్తూర్బాలో తరగతి గదులు, వంటశాల, సరుకులు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 8వ తరగతి విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు బోధించి వారిలోని నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం బీర్‌పూర్ తహసీల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు, తదితర రెవెన్యూకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడూ వరద పరిస్థితిని పరిశీలిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్లు రమేశ్, నరేశ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు భాస్కర్ రావు, కృష్ణ, శ్రీనివాస్, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో చర్చిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జగిత్యాల, జూలై 25: జిల్లా కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి పరిశీలించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్: సత్తక్కపల్లి ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

మెట్‌పల్లి, జూలై 25:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల నేపథ్యంలో డయేరియా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఇంద్రనగర్‌లో గల ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల గేటు వద్ద, బాత్రూం వద్ద అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలు, భోజనం నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ప్రధానోపాధ్యాయుడు తాహేర్, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 25: పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని, పనుల్లో అజాగ్రత్త వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి రోజూ నిర్దేశిత సమయంలో చెత్త సేకరణకు ట్రాక్టర్ తిరుగుతుందా అని ఆరాతీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. మంచినీటి క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. మురుగు కాలువల్లోని సీల్ట్‌ను తొలగించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కార్యదర్శులపై వేటు పడుతుందని హెచ్చరించారు. అనంతరం సత్తక్కపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

జగిత్యాల, జూలై 25: కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.3300 కోట్లు మాత్రమే ఇచ్చారని, తెలంగాణకు సైతం నిధుల కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, మారిశెట్టి సూర్యప్రకాశ్, బండపెల్లి మల్లీశ్వరి, రాపర్తి రవి, రుషికేశ్, గంగారెడ్డి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

- అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి
- ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, జూలై 25: నేర విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఆయన అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరు నెలల్లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు, కేసుల పెండింగ్, పరిష్కారాలను స్టేషన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కేసులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, మహిళలు, చిన్నపిల్లలపై దాడులు, అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్లు ఎప్పటికప్పుడు జారీ చేయాలని, తప్పించుకు తిరుగుతున్న వారికి ఎన్‌బీడబ్ల్యూలను అందజేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వరద, ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఇతర జిల్లాల నుంచి జిల్లాకు గంజాయి రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీమ్‌రావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, ఉమామహేశ్వర్‌రావు, రంగారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు వేణుగోపాల్, రాంనర్సింహారెడ్డి, నీలం రవి, నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

మెట్‌పల్లి రూరల్, జూలై 25: మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెట్‌పల్లి ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు సురిగి శ్రీనివాస్‌గౌడ్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, చిన్నారెడ్డి, చింటూ పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న లొంకరామన్న జలపాతం

లొంక రామన్న గుట్టపై నుంచి వస్తున్న నీరు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కథలాపూర్ మండలం పోతారం గ్రామ శివారులోని లొంక రామేశ్వరస్వామి (లొంకరామన్న) ఆలయం పక్కన ఉన్న గుట్టపై నుంచి నీళ్లు ఉధృతంగా పారుతున్నాయి. గుట్ట పైనుంచి జాలు వారుతూ కనువిందు చేస్తున్నాయి. జలపాతాన్ని చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

-కథలాపూర్, జూలై 25

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

కథలాపూర్, జూలై 25: గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని డీఎల్పీవో శంకర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన పారిశుధ్య పనులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి సాయినాథ్, సత్తయ్య తదితరులున్నారు.

గోరింటాకు వేడుకలు

కథలాపూర్, జూలై 25: కథలాపూర్ మండలం చింతకుంట ప్రభుత్వ పాఠశాల, సిరికొండలోని జ్యోతివాణి పాఠశాలలో గురువారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్, ఉపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవో బాధ్యతల స్వీకరణ

కథలాపూర్, జూలై 25: కథలాపూర్ ఎంపీవోగా రాజశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రవీణ్ మల్యాల మండలానికి బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఎంపీవోగా పనిచేస్తున్న రాజశేఖర్ ఇక్కడికి వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా నరేందర్ బాధ్యతలు తీసుకున్నట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూలై 25: ధర్మపురి క్షేత్రంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామి వారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలి

రాయికల్, జూలై 25: పట్టణంలోని పెద్ద చెరువు వద్ద చదును చేసిన స్థలంలో మొక్కలు పెట్టి, క్రీడాపరికరాల ఏర్పాటుతో పాటు పెద్ద చెరువు, ప్రభుత్వ దవాఖాన, జగిత్యాల రోడ్డులో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, కౌన్సిలర్లు సాయికుమార్, మహేశ్ గౌడ్, సువర్ణ-సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మెట్‌పల్లి, జూలై 25: పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని బీజేపీ సీనియర్ నాయకుడు డా.రఘు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఏలేటి నరేందర్‌రెడ్డి, బొడ్ల రమేశ్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

మారుతీనగర్, జూలై 25: మెట్‌పల్లి పట్టణంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా జనసేన నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఇక్కడ జనసేన నాయకులు వొడ్నాల రామారావు, చిలువేరి సాయికృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌కుమార్, అభినవ్, ఆనంద్‌రాజ్‌గౌడ్, కార్యకర్తలు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం

మెట్‌పల్లి, జూలై 25: ఆర్టీసీ మెట్‌పల్లి డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన టీ దేవరాజు గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని కలెక్టర్ సూచించినట్లు డీఎం తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ

మెట్‌పల్లి రూరల్, జూలై 25: చౌలమద్ది గ్రామంలో శ్రీ వేంకటేశ్వర సంఘం ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు చేశారు. వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, నాయకులు తీపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు. వెల్లుల్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బోనాల వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి హెచ్ఎం రవీందర్ బోనం ఎత్తుకున్నారు.

మారుతీనగర్, జూలై 25: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మనుమయ, గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఐదు చేతుల పోచమ్మ తల్లికి బోనాలు చేశారు. ఈ వేడుకల్లో విశ్వబ్రాహ్మణ మనుమయ, గంగపుత్ర సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూలై 25: పట్టణంలోని ఏస్కోనిగుట్ట కాలనీవాసులు గురువారం పోచమ్మ బోనాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, తిరుమల గంగాధర్, కౌన్సిలర్ నాగభూషణం, ఉమాదేవి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

మెట్‌పల్లి రూరల్, జూలై 25: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో నీరు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్ పోర్ట్ పోయినది

ముత్యం కుమార్, S/o: స్వామి, గ్రా॥ తారుపల్లి, మం॥ కాల్వ శ్రీరాంపూర్, జి॥ పెద్దపల్లి అను నాయొక్క పాస్ పోర్ట్ (No: K4135142) 5 నెలల క్రితం మా ఇల్లు కూల్చివేసి మరో ఇంటికి షిఫ్ట్ అయ్యేటప్పుడు పోయినది. దొరికిన వారు సంప్రదించండి.
సెల్: 96033 50915

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

కోరుట్ల, జూలై 25: పట్టణంలోని బిలాల్‌పుర అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమాధికారి నరేశ్ గురువారం సందర్శించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, రికార్డులను పరిశీలించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రేమలత, టీచర్ సాయిశ్వరి ఉన్నారు.

పెగడపల్లి, జూలై 25: పెగడపల్లి మండలం సుద్దపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాలను తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నదీంహుస్సేన్, అంగన్‌వాడీ టీచర్లు జమున, రజిత, శ్రీదేవి, ఆయాలు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మల్లాపూర్/కథలాపూర్, జూలై 25: రైతు బీమా కోసం అన్నదాతలు దరఖాస్తు చేసుకోవాలని ఏవోలు లావణ్య, యోగితా గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు సంబంధిత క్లస్టర్ పరిధిలోని ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుదారులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులతో ఏఈవోల వద్ద దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుల హర్షం

జగిత్యాల, జూలై 24: పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ మెడికల్ సరెండర్ లీవ్ బిల్లులన్నీ వచ్చే మాసంలో చెల్లింపులు జరుగుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో హామీ ఇవ్వడంపై పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, బోయినిపెల్లి ఆనంద్‌రావు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ కాలనీ, మోతే, ధరూర్, టీఆర్‌నగర్, హున్నాబాద్, లింగంపేట్, గాంధీనగర్, ఖాజీపుర న్యూ హైస్కూల్ పాఠశాలల్లో గురువారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వుటూరి మహేశ్, అర్బన్ అధ్యక్షుడు బాసిత్, జిల్లా బాధ్యురాలు చందన, మండల బాధ్యులు శోభన, షఫీ, రమేశ్, ప్రవీణ్, రాజేశ్, శ్రీదేవి, శశికళ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల రూరల్, జూలై 25: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిస్టులను గుర్తించి ఆర్థిక సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం చిత్రకళ చైతన్య యాత్రలో భాగంగా ఆర్టిస్టులు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారు సత్యనారాయణ, సత్యనారాయణ, బాలకృష్ణ, విశ్వతేజ, మల్లేశ్, రవి, రాజు, సతీశ్, రమేశ్, బాను, శ్యామ్, సలాం తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

పెగడపల్లి, జూలై 25: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి సూచించారు. గురువారం పెగడపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో పర్యటించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, మండల వైద్యాధికారి నరేశ్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగిత్యాలలో మూడు ఇండ్లల్లో చోరీ

జగిత్యాల కలెక్టరేట్, జూలై 25: పట్టణంలోని గోవిందపల్లెలో బుధవారం రాత్రి మూడు ఇండ్లల్లో చోరీ జరిగింది. బాధితులు, జగిత్యాల టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవిందపల్లెకు చెందిన సతీశ్ ఇంటికి తాళం వేసి డాబాపై ఉన్న మరో ఇంట్లో నిద్రించారు. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో భద్రపరిచిన రూ. 4.50 లక్షల నగదు, 15 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అలాగే, సతీశ్ ఇంటి సమీపంలో ఓ రిటైర్డ్ ఉద్యోగి ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లాడు. తాళం పగులగొట్టి లోపలికి వెళ్లగా, విలువైన వస్తువులు దొరకకపోవడంతో సదరు ఉద్యోగి ఇంటికి అమర్చుకున్న సీసీ కెమెరాలు, సీసీ పుటేజీ రికార్డు అయ్యే డీవీఆర్, వైఫై రూటర్లను ధ్వంసం చేశారు. వీరి ఇండ్ల సమీపంలో మరో ఇంట్లో చోరీ చేయగా, ఎలాంటి వస్తువులు పోలేదు. జగిత్యాల టౌన్ పోలీసులు వెళ్లి వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడిని రక్షించిన పోలీసులు

కోరుట్ల, జూలై 25: పట్టణ శివారులోని పూల్ వాగులోకి మెట్‌పల్లి పట్టణం గాజులపేటకు చెందిన సయ్యద్ తహసీన్ (55) బహిర్భూమికి వెళ్లాడు. అదుపుతప్పి వాగులో పడిపోయాడు. గాయాలు కావడంతో కదలలేని స్థితిలో సుమారు ఐదు గంటల పాటు